यह है अनुकरण की प्रबल शक्ति । कौन है जो इसके अलंघनीय प्रभाव का सामना कर सके ? क्या कोई व्यक्ति निमग्न व्यावहारिक संसार को वकीलों, वैद्यों, इन्जीनियरों, ठेकेदारों और अन्य व्यसायियों को-धन के लिये पागल हुआ देख सकता है ? क्या कोई मनुष्य तत्ववेत्ताओं, राज-नीतिज्ञों, और देशानुरागियों को तेजोमय सुवर्ण का एक स्वर होकर गुणगान करते हुए सुन सकता है ? क्या कोई सभ्यता के उत्सुक प्रशंसक को लक्ष्मी देवी की सर्वशक्ति सत्ता को अंगीकार करते हुए देख सकता है ? क्या कोई सांसारिक सुख, शान्ति और हर्ष की गर्वित अभिलाषाओं के मन्दिर में जल चढ़ाते देख सकता है ? क्या कोई क्रोध, प्रतिहिंसा, ईर्ष्या, स्पर्धा और मत्सरता इन सबको अपनी सन्तुष्टि के साधनों की प्राप्ति के लिये दौलत के दरबार में हाथ बाँधे खड़ा देख सकता है ? क्या कोई व्यक्ति ऐसा है जो यह सब कुछ देखता हुआ भी सोना रूपी परम प्रतापी सम्राट् के आगे राजभक्ति की सौगन्ध न उठाए ?

अनुकरण की चोट से मनुष्य, धन की तलाश में दाएँ से वाएँ धक्के खाता है । समाज एक भँवर के सदृश है जिसमें जीवन रूपी समुद्र के सभी तैराक फँस जाते हैं, और जोर से इधर-उधर फेंके जाते है । आज यहाँ गिरे तो कल वहां पड़े-यहां तक कि मनुष्य केवल एक धन कमाने वाली मशीन बन जाता है । क्या समाज की यह दशा शोचनीय नहीं है ?

देखो धन का प्रेम उच्च भावों का कितना खून करता है ? कर्त्तव्य और स्वार्थ की आपस में मुठभेड़ है । धन की निग्रहकारिणी शक्ति सब बुराइयों की रक्षा करती है । उच्चतर मानव प्रकृति की आज्ञाओं की कुछ भी परवाह नहीं की जाती और उनको पाँव तले रोंदा जाता है । वैद्य और डाक्टर लोग शरीर धर्म विद्या के ज्ञान के प्रसार और स्वास्थ्य सम्बन्धी नियमों का जनता में प्रचार के स्थान में सादा से सादा रोगों और औषधियों को विदेशी नामों के वेश में छिपाते हैं और उपचार लेखों (नुसखों) के गुप्त संकेत नियत करके उनके मिलाने और तैयार करने की विधियों को प्रकट नहीं होने देते । वैद्यों का असंख्य दल जो इस समय हमारे देश में मौजूद है, बुद्धिमत्ता के साथ रोगों की जड़ को उखाड़ने और तन्दुरुस्ती की सुन्दर कली को खिलाने के स्थान में दिन रात बड़े यत्न से यही प्रार्थना करता है कि धनवान् और शक्तिशाली मनुष्य सदा कसरत से रोगग्रस्त हुआ करें । वकील लोग शान्तिमय मित्रता के भाव उत्पन्न करने और मेल मिलाप को बढ़ाने के स्थान में झगड़े रगढ़े को बढ़ाते और प्रतिहिंसक विरोध या गर्वित आवेश को चमकाते हैं । वणिक जनता के प्रयोजनों और आवश्यकताओं को पूरा करने और माँग और माल के नियम पर न्यायपूर्वक कार्य करने के स्थान में जो कुछ उन्हें मिल सके, सब लूट लेते हैं, बहुत थोड़ा देते हैं, अपने व्यापार की व्यवस्था पत्र गुप्त रखते हैं और अनभिज्ञ ग्राहको को अशुद्ध व्यापार की व्यवस्था पत्र गुप्त रखते हैं और अनभिज्ञ ग्राहकों को अशुद्ध माल देकर धोखा देते हैं । यहाँ तक कि उपदेशक और पादरी भी जिनका काम सीधी सादी सच्चाई और आचार की सांत्वना देने वाली बातें बताना और धार्मिक पुण्यशीलता और आध्यात्मिक प्रकाश के पवित्र सुखों का फैलाना होना चाहिये, धन कमाने की बड़ी बड़ी युक्तियाँ पढ़कर ही प्रमुदित होते हैं, और अपने दीर्घ, अन्धकारमय, दम्भ दूषित धर्मोपदेशों को गुह्य प्रलाप के साथ लपेट देते हैं । ये ऐसे उपदेश होते हैं जिनको कि वे आप भी न समझते हैं और न समझ सकते हैं ।

इस प्रकार इतना ही नहीं कि समाज में जो रुपया इकट्ठा करने का सहजावबोध पैदा हो गया है, उसने वैद्य और उपदेशक सबको एक जैसा अपने कर्तव्य और व्यवसाय से पथभ्रष्ट कर दिया है । इससे भी अधिक और घोर पाप है जिनमें कि समाज केवल धन प्राप्ति के लिये ही डूबा हुआ है । एक धनवान् मदिरा विक्रेता या एक धनी तम्बूका या अफीम बेचनेवाला बेरोक टोक मज़े से समाज में रहता है और उपने व्यवसाय के द्वारा फूलता फलता है, पर केवल धनाढय होने के कारण ही कोई उसे घृणा या उपेक्षा की दृष्टि से नहीं देखता । सहस्त्रों निर्धन निरपराध लोग उन अपराधों के लिये दोषी ठहराये जाकर जिनको कि उन्होंने कभी भी नहीं किया, दण्डित किये जाते हैं । परन्तु एक धनाढ्य अपराधी साफ अपराध प्रमाणित हो जाने पर भी रिश्च, बात या सिफारिश रूपी शस्त्र रखने के कारण सर्वथा बच जाते है । यद्यपि कवि तत्त्वेता पुकार २ कर कह रहे हैं कि सब मनुष्य बन्धु हैं, यद्यपि विशुद्ध धर्म अपने निर्वल धीमे स्वर से यह उपदेश कर रहा है कि हम एक उच्च पिता की सन्तान हैं फिर भी धनी लोग निर्वलों और निध४नों पर अपने लगातार अत्याचार उत्पात, अन्याय और दौरात्म्य से ऊँच नीच पैदा कर रहे हैं । धन के इस समारोह के कारण एक उपाधि धारी विद्यार्थी भी अपनी रुचियों को, प्रवृत्तियों को यदि कोई उसकी है, छोड़ देता है, और अपने अभिलषित व्यवसाय के लिये अपनी वास्तविक अयोग्यता को भलीभाँति जानता हुआ भी, डाक्टरों इञ्जीनियरों, वकालत और नौकरी पर पिल पड़ता है, और अपने दुष्ट व्यवसाय के परिणामों से संसार में तूफान मचा देता है । पत्र-सम्पादक जो अपने आपको लोकमत का नेता कहते हुए कभी लज्जित नहीं होता, निःसंकोच होकर अपनी आत्मा को बेच डालता है, और अपने सहायक दल का गुण गाता है

चार पत्रों के हीन गुण साहित्य, क्योंकि ार पत्रों का साहित्य बहुत कम सुधारने , पुनर्जीवित करने वाला, या उच्च करने होता है - को पढ़िये । आप देखोगे कि ा कितना थोड़ा भाग निर्दोष उपदेश, नेतृत्व या न्याय और सत्य के अर्पण ा है, और कितना अधिक ईर्ष्या, भूयिष्ठता, जातीय और स्वार्थ पर पक्षपात जानबूझकर मिथ्या वर्णन से भरा रहता उनकी सारी पुण्यशीलता और निरोपेक्षता ल दिखलावे और व्यवहार के लिए होती और वास्तव में यह नीच स्वार्थपरता और ाड़ालू साम्रप्रदायिकता के बदले में खरीदी ती है । क्या यह मनुष्यत्व है ?

ऊपर के विचारों से यह परिणाम अपने ाप निकलता है कि धन की प्राप्ति उन्माद ा तरह का एक रोग है । जब तक इस ाश्वव्यापी रोग का, जिसने कि इस समय माज को धेर रखा है, और सदाचार और ार्मिक भावों की जड़ को काट रहा है, ाधुनिक रोगनिदान-शास्त्र में उल्लेख न होगा ाह शास्त्र अधूरा ही रह जायेगा ।

इस रोग का नाम 'धन का डाह' रखना चाहिए, क्योंकि उन्माद के अन्य रूपो की तरह इसमें भी मानसिक समता नष्ट हो जाती है और विचार असंगत हो जाते हैं । इससे एक ही दिशा में अपरिवर्तनीय पक्षपात उत्पन्न हो जाता है । जो मानव प्रकृति को चेष्टा और उमंग के अन्य सब मार्गों से हटा लेता है और अन्ततः यह सारी शारीरिक रचना की ऐसी अत्युत्तेजित दशा बना देता है जो कि संयम या व्यापारों के स्वाभाविक अभ्यास से असंगत होती है । हैजा (विषूचिका) या इसी प्रकार के अन्य छूत के रोगों की तरह यह अपने सहायकारी बीज बहुलता से और दूर तक फैलाता है । इन चीजों को ग्रहणशील मानद-शरीर सुगमता से ग्रहण कर लेता है और संक्रामक रोगों की तरह यह भी पिता से पुत्र में, भाई से भाई में, और साथी से मित्र में सुगमता से संक्रमित हो जाता है । इसलिए-

धन का डाह उन्माद के सदृश एक रोग है जो बहुत शीघ्रता से उड़कर लगता है, एक पीढ़ी से दूसरी पीढ़ी में चला जाता है, असाध्य या दुःसाध्य है, और अतीव उग्र है ।

इस विचार से कि हमारे गुणग्राही पाठकों को रोग-निदान में किसी प्रकार का कष्ट न हो हम नीचे इस रोग के मोटे-मोटे चिह्न देते है । इसके लक्षण ये हैं-तर्पणातीत पिपासा या यशस्तृष्णा, सदा भूखा आमाशय एक कफमय (उदासीनता से भरा हुआ) और कर्कश (इचड़चिड़ा) स्वभाव, पहले दर्जे की इन्द्रिय सूक्ष्मता और शीघ्रोपित्य, पाशविक और मानुषी विकारों का प्रबल अन्तर्दाह, अशान्ति, निद्रा का अभाव और चिन्ता, गर्व, शक्ति और ज्वर की सी अवस्था के आक्रमण, नैतिक और आध्यात्मिक कार्यशक्तियों का पक्षाघात, इन्द्रियातीत या अलौकिक अनुभवों के प्रति जड़ता, अधिक खाने अधिक पहनने, आलस्य, विलासिता और मुख के लिए सीमातीत लालसा, बाह्य स्वाधीनता का बनावटी रूप व्यक्तिगत निर्बलता और क्षीणता ।

अब हम अपने उत्सुक पाठकों से सचाई, न्याय और साधुता के नाम पर पूछते हैं कि क्या, जो रोग मनुष्य को पागल बना देता है, जो रोग कि वेदान्त की हँसी उड़ाता, चिन्ताशील ध्यान या तत्वज्ञान को घृणा की दृष्टि से देखता, और ब्रह्मविद्या को अव्यवहार्य असाध्य और अयुक्त समझ कर उसका परित्याग कराता है, जो रोग मनुष्य जाति के नैतिक, युक्तिसंगत और आध्यात्मिक रीति से उन्नत और उच्च करने के सभी यत्नों को कल्पनात्मक बताकर कलंकित कराता है, जो रोग आत्मज्ञान को असंभव कहता है, जो रोग सदाचार को गिराकर औचित्य की सतह पर ले आता है, जो रोग विश्वपति की पूजा के स्थान में मूर्तिपूजा के एक अतिदीन और अतिनिकृष्ट रूप में तांवे, चाँदी और सोने की पूजा सिखाता है, जो रोग यह बतलाता है कि मनुष्य में खाने-पीने और रुपया कमाने के सिवाय और कोई प्रकृति नहीं, एक बार हम फिर पूछते हैं कि क्या ऐसे रोग को स्वयं जड़ से उखाड़ कर न फेंक देना चाहिए और इसको इस प्रकार न जला देना चाहिए कि यह फिर न उत्पन्न हो ? क्योंकि जब तक यह रोग विद्यमान है, सदाचार, धर्म, सच्चाई और तत्वज्ञान कोई भी नहीं रह सकता ।

धार्मिक विचारों के प्रवाह का नियम, निर्दोष मन, निरपेक्ष, सत्य पूर्ण प्रकृति, शान्त और अक्षुब्ध भाव, बलवान् उद्यमी बुद्धि और समाहत ध्यान है । पर दौलत के लिए अन्धाधुन्ध दौड़ धूप इन्हीं सद्गुणों की जड़ को खोखला कर डालती है । चिन्ता और अभिमान, जो रुपया पास होने के कारण अवश्य उत्पन्न हो जाते है, मन की शान्ति को नष्टक कर डालते हैं । जटिल सम्बन्ध में अनुराग, जो शक्ति पास होने से (रुपया शक्ति है) सदा उत्पन्न हो जाते हैं, थोड़ी बहुत रही-सही निरपेक्षिता और सत्यवादिता को भी दूर कर देते हैं । यहाँ तक कि चिन्ता के कारण अशान्त गर्व के कारण, कलहकारी और स्वार्थ के कारण पक्षपाती होकर मनुष्य एकाग्रता और निर्मल विचार दोनों की शक्ति को खो बैठता है ।

अहो ! स्वाधीनता, सच्ची और प्रकृत स्वाधीनता जिसमें मनुष्य अपनी परिस्थितियों और अवस्थाओं का दास नहीं रहता, प्रत्युत उनका स्वामी बन जाता है, कैसी उन्नति और सम्मान को देने वाली है और फिर भी मनुष्य में इस आनन्दमय अवस्था की वृद्धि और भाव को और कोई वस्तु इतना आघात नहीं पहुँचाती जितना कि धन का पास होना । जो मनुष्य अपने धन का घमण्ड करता है वह अवश्य ही अपने धन का दास है। दृष्ट-पुष्ट और तन्दुरुस्त मनुष्य सदा अपनी तन्दुरुस्ती का आनन्द लेता है । वह अपनी प्रकृति शक्ति से अनभिज्ञ नहीं और उस शक्ति के प्रयोग में जिस स्वतन्त्रता का अनुभव वह करता है । उस पर उसे यथार्थ अभिमान है, ऐसे मनुष्य को जब कभी कहीं जाने की कामना होती है तो वह अपने जंगम उपकरण (टांगों) को काम में लाता है, जब वह अपने बल और वीर्य को तरोताजा करना चाहता है तो वह शारीरिक व्यायाम करता है, जब कभी उसे विश्राम की आवश्यकता होती है तो वह आकाश के शुद्ध वायु का सेवन करने या प्रकृति के दृश्यों का आनन्द लूटने के लिए बाहर चला जाता है, जब कभी उसे एक सच्चे मनुष्य की तरह अपनी आत्मा का ज्ञान प्राप्त करने की अभिलाषा होती है तो वह ध्यानावस्थित होकर उच्च विचारों को बढ़ाता है, जब कोई रोग या गर्मी और सर्दी की अधिकता उसको सताती है तो वह अपनी स्वयं चिकित्सक प्रकृति की निन्द्रित और स्थित पालक शक्तियों को जगाता है। सारांश यह है कि जिन पदार्थों की उसको आवश्यकता पड़ती है वे प्रकृति ने स्वयं ही उसे पर्याप्त परिमाण में दे रखे हैं । पर धनाढच का सारा दारोमदार द्रव्य की भड़कीली चीज पर ही है। एक स्थान से दूसरे स्थान तक पहुँचने के लिए उसे गाड़ी का प्रयोजन है, वह पैदल नहीं चल सकता । स्वाभाविक स्वास्थ्य की चमक दमक के स्थान पर उसमें औषधियों के प्रभाव से या चिकित्सक वैद्यों की सहायता से तोंद निकली होती है, तन्दुरुस्त आमाशय और सादा भोजन होने के स्थान पर उसका भोजन देर से पचने वाला, उसका आमाशय बिल होता है, जिसे उसे पचाने के लिए ऊपर से तेज मदिरा पीने की

आवश्यकता होती है । बाहर निकल कर प्राकृतिक दृश्यों का आनन्द लूटने के स्थान वह अपने कमरे की दीवारों पर निर्जीव निःशब्द चित्र लटकाता है । वह स्वाभाविक तितिश्रा के स्थान में पंखों को शीतल करने वाली शक्ति, आग को गरम करने वाला विशेष गुण, शरबतों को तरोताजा करने वाली शक्ति और मदिरा के उत्तेजित प्रभाव के पूर्णतः आश्रित रहता है । क्या यही स्वाधीनता है, जिसका अनुभव मनुष्य को करना चाहिए ।

इस प्रवृत्ति के परिणाम केवल इसी सीमा तक नहीं बढ़े हैं। आधुनिक सभ्यता धन की गिरगिट की भाँति रंग बदलने वाले गुण के कारण पैदा हुआ एक दृश्य चमत्कार इस प्रवृत्ति के विश्रुत कार्यों से भरी पड़ी है । प्राचीन संसार ने बर्बर और असभ्य पैदा किए थे, क्योंकि वे वर्षा और वायु से अस्थायी रक्षा के लिए बनाई हुई केवल कुटियों या सुफाओं में प्रायः नंगे रहने वाले मनुष्य प्रकृति के बलवान् नमूने थे, क्योंकि उनकी आवश्यकता थोड़ी होने के कारण उनकी कलाएँ सादी और गिनती की थी । क्योंकि प्रबल स्मरण शक्ति रहने के कारण उनका ज्ञान वही था जिसे वह कण्ठस्थ कर लेते थे, और प्रमाण देने के लिए उनकी पुस्तकें या पुस्तकालय उनकी स्मृति की तख्ती का अभ्रान्त लेख था, क्योंकि निर्मल मस्तिष्क रखने के कारण दृष्टान्त ऐसे साधारण और प्रसिद्ध होते थे कि उनकी युक्ति उथली प्रतीत होती है । क्योंकि बुद्धि के तीक्ष्ण होने के कारण वे उपमिति से युक्ति देते थे, इसलिए अवलोकन ही उनका ज्ञान था । सारांश, संसार जैसे मनुष्य आजकल उत्पन्न करता है वे उनसे सर्वथा भिन्न थे । आधुनिक संसार ऐसे सभ्य मनुष्य पैदा करता है जो "मनुष्य प्रकृति के दुर्वल नमूने है ।" उनकी वास्तुविद्या विशाल और अधिक स्थायी है । इनकी कलाएँ जटिल और बहुसंख्यक हैं । इनकी स्मरण शक्तियाँ निर्बल, दूषित और अधिक अविश्वसनीय हैं । इनके पुस्तकालय इतने भारी हैं कि एक स्थान से उठाकर दूसरे स्थान में ले जाए नहीं जा सकते । इनके उदाहरण भारी और अपूर्ण है, क्योंकि उनको बपतिस्मा की रीति पर अस्पष्ट, संस्कृत और परिभाषिक भाषासरणि से वैज्ञानिक रंग में प्रकट किया जाता है । इनका तर्क आनुमानिक है, इनकी परीक्षा प्रयोग है, इनकी युक्ति सम्भाव्यताओं की कल्पना है । यह है नैतिक और मानसिक सभ्यता पर धन का बहुविस्तीर्ण प्रभाव । यदि धनाढय होने में इतनी दुष्ट प्रवृत्तियाँ और संदेहजनक परिणाम भरे पड़े हैं, तो इससे यह कल्पना न कर लेनी चाहिए कि जो प्रायः इसका उलट अर्थात् दरिद्रता कहलाती है, उसमें इनसे कुछ कम है । क्योंकि संस्कृत में कहा है -

**बुमुक्षितः किं न करोति पापम् ।**

"ऐसा कौन सा पाप है जो दरिद्रता न करती हो ।" दरिद्रता से हमारा अभिप्राय उस कठिन भारी धातु के अभाव से नहीं जो दूसरे तौर पर सोना कहलाती है, (क्योंकि ताँबा, सोना, चाँदी ऐसे निर्जीव पदार्थों का सजीव आत्मा की शारीरिक, मानसिक और नैतिक समृद्धि पर क्या परिणाम हो सकता है) प्रत्युत हमारा अभिप्राय मन की दरिद्रता से है । क्योंकि जहाँ केवल धातु के अभाव की ही शिकायत हो वहाँ उसकी पूर्ति शारीरिक परिश्रम और मस्तिष्क चिन्ता की चिन्ताशील युक्ति से भलीभाँति की जाती है । परन्तु मन के आध्यात्मिक और सञ्चय में जो कि सारे उद्योग, बुद्धि प्रभाव, भद्रता और उपभोग सबका एक सा आधार है, प्रकृत द्रव्य की कमी कैसे पूरी हो सकती ? संसार की भूल इस बात में है कि उसने सांसारिक गुह्य स्थूल वस्तुओं को किसी काम का ख्याल कर लिया है, और ऐसे द्रव्यों के वाहुल्य को सम्पत्ति का चिह्न समझ लिया है । सच्ची सम्पत्ति आत्मा का धन, और मन का चतुर्विध सहज गुणों से भरा होता है । वे सहज गुण ये हैं - स्वास्थ्य, इच्छा और शारीरिक बल का गुण, मानसिक शक्तियों का गुण, नैतिक और भावप्रधान सञ्चय का गुण । जिस व्यक्ति को इन मानसिक गुणों में से उचित भाग मिला है उसे चाहिए कि धातु के छोटे दो कठिन और गुरु चमकते हुए टुकड़ों को जो सिक्के के नाम से प्रसिद्ध हैं, तुच्छ समझ कर त्याग दें । क्योंकि मन की इस स्वाभाविक शक्तियों से काम लेने के अतिरिक्त और कोई स्वाधीनता, सच्ची स्वतन्त्रता और माहात्मय नहीं । बुद्धि ही सर्वोपरि नियम है । मदोत्कट सिंह, महाकाय हस्ती, उग्र शार्दुल, भोंकने वाला भेड़िया, रक्त पिपासु शिकारी कुत्ता, मनुष्य की निग्रहकारिणी श्रेष्ठ बुद्धि के द्वारा धमकाये जाते हैं, वन के उच्छृङ्खल पशु पालतू बनाये जाते हैं, खानों-से कठिन चट्टानें पृथक् की जाती हैं, पृथिवी के पेट से बन्द खजाने निकलवाये जाते हैं, प्रबल नदियों के मार्ग बदल दिया जाते हैं, जल प्रपातों की तीव्र शक्ति छीनकर घूमने वाली कलों को दी जाती है, आग और पानी से प्रतिक्षण ४० या ५० मील प्रति घण्टा के घोर वेग से लाखों मन बोझ खिंचवाया जाता है, आकाशस्थ बिजली को नोकदार वज्रशूलों के द्वारा कैद कर लिया जाता है, ये सब काम श्रेष्ठ बुद्धि के पथ प्रदर्शन और उपदेश के प्रताप से ही किये जाते हैं। केवल भौतिक ब्रह्माण्ड या पशु जगत् ही इस प्रकार बुद्धि की शक्ति द्वारा पराजित नहीं हुआ । स्वच्छन्द राजत्व धनवानों के प्रबल राज्य, जन्म के अभिमान, और वंश के गर्भ को भी तर्क के प्रजातन्त्र, "मन के राजतन्त्र" या "बुद्धि के लोकसत्ताक" शासन ने नीचा दिखलाया और अधीन किया है । और इससे बढ़कर जिन विद्यार्थियों के बाल वृद्धावस्था के कारण श्वेत हो चुके हैं, उन्होंने भी अपने आप ग्रहण किए हुए महत्त्व को छोड़कर श्लेष्ठतर बुद्धि वाले लोगों (चाहे वे तरुण ही क्यों न हों) के चरणों में बैठकर शिक्षा प्राप्त की है । यहाँ तक कि उद्यमशील निपुण और चतुर मनुष्यों ने भी नवीन विचारों की सर्वशक्तिमत्ता के सामने सिर झुकाया है

अतएव यह बात चित्तपट पर भली भाँति अंकित होनी चाहिए कि बुद्धिरूपी धन ही सच्चा धन है । यह अक्षय धन है। इसकी जितनी पूजा और सम्मान किया जाये, थोड़ा है । भौतिक और जड़धन को हमें सबसे निकृष्ट समझना चाहिए । मनु भगवान् कहते हैं -

**वित्तं बन्धुर्वयः कर्म विद्या भवति पंचमी ।**
**एतानि मान्यस्थानानि गरीयो यद्यदुत्तरम् ।।**

"सम्पत्ति, जन्म का माहात्म्य, आयु, व्यवसाय सम्बन्धी कौशल या निष्कपट उद्यम और ज्ञान (बुद्धि विभव) ये पाँच चीजें सम्मान के योग्य हैं, और इनमें पहली से पीछे वाली आदरणीय हैं ।" परिणाम यह निकलता है कि मानसिक ऐश्वर्य सबसे अच्छा धन है, और कि इसकी तलाश (जो कि धन की तलाश से सर्वथा विपरीत है) ही मनुष्य प्रकृति की श्रेष्ठता के समुचित है । मन ही शक्ति का सच्चा उद्गम स्थान है, और विचार (या ज्ञान) ही सच्ची सम्पत्ति है, जिसके सामने शेष सबकुछ मिट्टी में मिलकर नष्ट हो जाता है । उपनिषद् कहती है-

**आत्मना विन्दते वीर्यं विद्यया विन्दतेऽमृतम् ।**

सच्ची शक्ति आत्मा से आती है और अमरत्व विचारों (बुद्धि) से प्राप्त होता है ।



# అస్పృశ్యులకు 'నో ఎంట్రీ'

– ఎం.వి.ఆర్.శాస్త్రి

అది అంటరానితనానికి ఆఖరి మెట్టు. కుల వివక్షకు పరాకాష్ఠ.

ఒకానొకప్పుడు దళితులను అగ్రవర్ణాల వారి సరసన కూచోనిచ్చేవారు కాదని, తాకనిచ్చేవారు కాదని, వారి పిల్లలను కులీనుల బళ్లో చదవనిచ్చేవారు కాదని, దేవాలయాల గడప తొక్కనిచ్చేవారు కాదని విన్నాం. చదివాం. గుడి లోపలికి వెళ్లే మాట దేవుడెరుగు. కనీసం గుడి బయట రోడ్డు మీద కూడా వారిని నడవనిచ్చేవారు కాదంటే నమ్ముతారా ?

ఎప్పుడో శతాబ్దాల కింద వేదాధ్యయనాలు జరిగే బ్రాహ్మణవాడల్లోకి పంచములు వెళ్లగలిగే వారు కాదంటే... పెద్ద కులాల మోతుబరులు వీధిలో ఎదురైతే చెప్పులు చేతపట్టుకుని ఒకపక్కన ఒదిగి ఉండవలసి వచ్చేదంటే అప్పటి దేశకాల పరిస్థితుల్లో సామాజిక కట్టులిట్లు అంత కర్కశంగా ఉండేవని – సమర్థించలేకపోయినా కనీసం అర్థం చేసుకోవచ్చు. కాని – కుల దురహంకారంతో కళ్లకు పొరలు కమ్మినవాళ్లు ఏకంగా కొన్ని కులాలకు కులాలనే దేవుడి దరిదాపుల్లోని వీధుల్లో కాలు పెట్టకుండా నిషేధిస్తే... ఈ ఆధునిక కాలంలో కూడా రాజ్యమేలేవాళ్లు, న్యాయాన్ని నిలబెట్టాల్సిన ప్రభువులు బాధిత జనంలో కదలిక వచ్చిన తరువాత ఆ అమానుత ఆంక్షనే బలపరిచారంటే ఒక పట్టాన నమ్మశక్యం కాదు.

కాని అది యధార్థం. నేటికి తొంభై ఏళ్ల కింద మన దేశంలోనే అటువంటి దారుణ దురంతం జరిగింది. దాని మీద పెద్ద అలజడే లేచింది.

కాని – షరా మామూలే. మహాత్ముని దయవల్ల ఉద్యమం కాస్తా చప్పబడి చచ్చుబడిపోయింది.

అదే – చరిత్ర ప్రసిద్ధి చెందిన వైకోమ్ సత్యాగ్రహం.

అంటరానితనపు భయానక వికృత రూపాన్ని మొత్తం దేశం నివ్వెరపోయేలా కళ్లకు కట్టించింది వైకోం వ్యవహారం. వైకోం అనేది కేరళలో కొచ్చి(న్)కు ఆగ్నేయాన కొట్టాయం సమీపాన ఒక మోస్తరు పట్టణం. అక్కడి శివాలయం కులమౌఢ్యానికి పెట్టింది పేరు. అది నాలుగు ఫుట్‌బాల్ గ్రౌండ్‌లంత పెద్ద ప్రాంగణం. దానికి మూడు దారులు. అవి ఊళ్లోని పెద్ద బజారుగుండా వెళతాయి. వాటిలో అడుగుపెట్టేందుకు అవర్ణులు అనర్హులు. అస్పృశ్యుల గాలి సోకితే మహా దేవుడి ఆలయం అపవిత్రమవుతుందనీ, వారి నీడ పడితే చాలు గుడికి వెళ్లే భక్తులు మైలపడతారనీ గుడి పెత్తందార్ల నమ్మకం. అందుకే–'ఇజవలు, పులయలు, తియ్యలు తదితర నిమ్న కులాల వారికి ప్రవేశం నిషిద్ధం' అని గుడి చుట్టుపక్కల పబ్లిక్ రోడ్ల మీద బోర్డులు పెట్టారు.

మనలో మాల మాదిగలలాగే అవి కేరళలోని దళిత కులాలు. పైకులాల పవిత్రులు అంతగా చీదరించుకోవటానికి ఆ అవర్ణులేమీ అనాగరికులు కారు. మరీ అంత అసహ్యంగా, జుగుప్సాకరంగా బతికేవారూ కాదు. ప్రధానంగా కల్లుగీత పనివారైన ఇజవలలో కులీనులతో సమానంగా చదువుకున్నవారు, ఎవరికీ తీసిపోని పరువు ప్రతిష్ఠలు ఉన్నవారు ఎంతోమంది ఉండేవారు. కాని ఆ కులంలో పుట్టినవాడెవడైనా నలభై అడుగుల లోపు దూరాన తమ కంట పడితే మైల పడతామని భూస్వామ్య వర్గపు నాయర్ల భావన. అలాగే ఇజవల కంటే తక్కువ స్థాయి అయిన పులయల గాలి అరవై అడుగుల దూరం నుంచి సోకినా మైల పడతామని అగ్రవర్ణాల భయం !

ప్రధానంగా వ్యవసాయ కార్మికులైన పులయుల కాయకష్టం లేకుండా ఏ కులీనుడికీ కంచంలోకి అన్నం రాదు. పులయలు పండించే ధాన్యం, 'తియ్య'లు కోసే కొబ్బరికాయలు 'షానార్లు' తయారుచేసే బెల్లం, 'పరియ'లు చేసే కష్టం దేవుడి సేవకు నిరభ్యంతరంగా పనికివస్తాయి. వాటికి లేని అంటు వాటిని చేసేవాళ్లకు మాత్రం ఎందుకని నారాయణగురు వంటి దళిత గురువులు ఎన్ని విధాల చెప్పినా ప్రయోజనం లేదు. పంచముల చూపు పడితేనే శివలింగం అపవిత్రమై పూజకు పనికిరాకుండా పోతుందన్న మూఢ నమ్మకం సడలలేదు.

తమకు గుడిలో ప్రవేశం లేకపోయినంత మాత్రాన అవర్ణులకు కొల్లబోయింది ఏమీలేదు. కాని గుడి చుటుటపట్ల రోడ్లను కూడా తమకు బందు చేయటం వారికి పెద్ద ఇబ్బంది. వాటిని వాడనే కూడదని అనడం వల్ల రెండు మైళ్లు ఎక్కువ నడిచి చుట్టూ తిరిగి ఊళ్లోకి వెళ్లవలసి వచ్చేది. చిత్రమేమిటంటే – దళిత కులంలో పుట్టినవారెవరైనా కిరస్తానీ మతమో, తురక మతమో పుచ్చుకుంటే గుడి వీధులలో యథేచ్ఛగా తిరగవచ్చు. అదే కులంలో మిగిలిన వారు మాత్రం ఆ వీధుల్లో అడుగుపెట్టడం నేరం.

ఓసారి అయ్యంకలి అనే పులయ కుల ప్రముఖుడు ఎడ్లబండి మీద గుడివీధిలోకి వెళ్లబోతుంటే సవర్ణులు అడ్డగించి బలవంతంగా దింపేశారు. ఆ మానవుడినేమో కోసెడు దూరం చుట్టూ తిరిగి నడుచుకుటూ ఊళ్లోకి వెళ్లమన్నారు. అతడెక్కిన బండినీ, ఎడ్లను మాత్రం గుడి వీధి మీదుగా పోనిచ్చారు.

ఇది తరతరాలుగా సాగుతున్న దారుణ వివక్ష. కథాకాలానికి నూరేళ్ల కిందట కాబోలు రెండు వందల మంది ఇజవ యువకులు కట్టుబాటును ధిక్కరించి మహాదేవాలం లోపలికి సామూహికంగా వెళ్లి పూజ చేయతల పెట్టారు. అప్పుడు తిరువాన్కూరు రావీ బలరామవర్మ. ఫలానా తేదీన ఇజవలు ఆలయ ప్రవేశం చేయనున్నారని తెలియగానే దివాను దాళవ కుంచుకుట్టి పిళ్లై ఆ సంగతేదో చూడమని తన మనిషిని పంపాడు. అతగాడు

గుడి పెద్దలతో మాట్లాడి సాయుధ మూకను సిద్ధం చేశాడు. అనుకున్న ప్రకారం ఇజవ యువకులు ఊరేగింపుగా తూర్పు వైపు నిషిద్ధ వీధిలో అడుగుపెట్టి గుడివైపు కుదిలారో లేదో దివాను మనుషులు విరుచుకుపడ్డారు. మొత్తం 200 మందినీ చంపేసి, గుడికి ఈశాన్యాన నీటి మడుగులో పాతిపెట్టారు. దాళవపిళ్లై చేయించిన సంహారం కాబట్టి ఆ మడుగుకు 'దాళవకులం' అని పేరు వచ్చింది.

1865లో తిరువాన్కూరు ప్రభుత్వం తమ రాజ్యంలోని పబ్లిక్ రోడ్లను అన్ని కులాలవారూ సమానంగా ఉపయోగించుకోవచ్చని ఉత్తర్వు చేసింది. దాని ప్రకారం వైకోం గుడికి వెళ్లే రోడ్ల మీదా తమను అనుమతించాలని దళితులు కోర్టుకెక్కారు. వ్యాజ్యం హైకోర్టు దాకా వెళ్లింది. ఉన్నత న్యాయస్థానం వారేమో ప్రభుత్వ ఉత్తర్వు రాజవీధులకు మాత్రమే వర్తిస్తుందని తేల్చారు. వైకోం గుడి చుట్టూ ఉన్నవి 'రాజవీధులు' కాదని, అవి 'గ్రామ వీధులు' అని చెప్పి కేసు కొట్టేశారు. సంప్రదాయాన్ని ధిక్కరించి సదరు గ్రామ వీధులలో అవర్ణులు అడుగు పెట్టకుండా సవర్ణుల కోరిక మేరకు పోలీసు కాపలాను కూడా ఏర్పాటు చేయించారు.

న్యాయస్థానం ద్వారా కాని పనిని చట్టసభ ద్వారా సాధించాలని 1905లో ఇజవలు కొంత ప్రయత్నం చేశారు. తిరువాన్కూరు రెజిస్లేచరులో ముగ్గురు ఇజవ ప్రతినిధులు వైకోం వీధుల్లో దళితులపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలని గట్టిగా కోరారు. అది మతపరమైన సమస్య కనుక అందులో తాము కలగజేసుకోలేమని ప్రభుత్వం చేతులెత్తేసింది.

కాలం అలా నడుస్తుండగా ఒకసారి దళితుల ఆరాధ్య గురువైన శ్రీ నారాయణ గురుస్వామి ఏదో పని మీద ఒకసారి వైకోం వెళ్లాడు. లక్షలాది భక్తులకు జ్ఞానబోధ చేస్తున్న ఆ ఆధ్యాత్మిక గురువును కూడా అవర్ణుడిగా పుట్టిన పాపానికి కోవెల వీధిగుండా వెళ్లటానికి వీల్లేదని సవర్ణులు అడ్డుకుని అవమానించారు. అంతటి మహనీయుడు వెళుతున్న రిక్షానే ఒక తాగుబోతు వర్ణుడు కులం లిరణంతో అడ్డగించినందుకు ఆయన భక్తులు ఆగ్రహించి తిరగబడితే ఏ ప్రభుత్వమైనా వారిని ఆపగలదా అని 'మలయాళ మనోరమ' పత్రిక 1924 మార్చి 29న ఘాటైన సంపాదకీయం రాసింది. తిరుగుబాటు రాకపోయినా ఈ ఉదంతంతో నారాయణగురు భిమానుల్లో పెద్ద కదలిక వచ్చింది. దుర్మార్గపు కట్టుబాటును మట్టుపెట్టే వరకూ నిద్రపోని గురుస్వామి అనుంగు శిష్యుడు టి.కె. మాధవన్ కంకణం కట్టుకున్నాడు.

ఇంచుమించుగా ఆ కాలంలోనే శ్రద్ధానందస్వామి దృష్టి కూడా వైకోం వైపరీత్యం మీద పడింది. ఆయన శిష్యులు మిగతా ప్రాంతాల్లో లాగే వైకోంలోనూ వివిధ కులాల వారిని ఆర్యసమాజ్‌లోకి చేర్పిస్తుండేవారు. ఆ క్రమంలో కొందరు అవర్ణులనూ వారు ఆర్యసమాజ్‌లో కలుపుకున్నారు. అందులో చేరాక కులాలు మిగలవు. అందరూ ఆర్యులే అవుతారు. కాబట్టి వారిని పూర్వపు కులాలలకు చెందినవారుగా పరిగణించరాదనీ, క్రైస్తవ, మహమ్మదీయ మతాల్లో చేరిన అవర్ణుల్లాగే వారినీ కోవెల వీధిలో రాకపోకలను అనుమతించాలనీ ఆర్య సమాజికులు డిమాండు చేశారు. ధికారులు మొదట అందుకు అంగీకరించారు. కాని సవర్ణుల ఒత్తిడి మీద ప్లటుమార్చి, ఆర్య సమాజంలో చేరినా అవర్ణులు అవర్ణులే - గుడివీధిలో తిరగడానికి అనర్హులే అని తేల్చారు.

దాని మీ శ్రద్ధానందస్వామీ భగ్గుమన్నాడు. "It means that a member of the depressed classes can not have his social liabilities removed unless he forsakes the Hindu society and religion". *(దీని అర్థం దళిత వర్గాలకు చెందినవాడు హిందూ సమాజాన్ని, మతాన్నీ వదిలేసుకుంటే తప్ప తనకున్న సామాజిక వైకల్యాలను తొలగించుకోలేడు అన్నమా)* అని 1924 మే 11 తేదీ **'లీడర్'** పత్రికలో శ్రద్ధానంద తీవ్ర ఆక్షేపణ వ్యక్తపరిచాడు. హిదూ సమాజం, ముఖ్యంగా హిదూ మహాసభ అధ్యక్షుడైన పండిట్ మదన్‌మోహన్ మాలవీయ దీనిపై ప్రత్యక్ష కార్యాచరణకు దిగాలని ఆయన ఉద్బోధించాడు. అలాగే మహాత్మాగాంధీకి పరిస్థితిని వివరించి, దళితుల పౌర హక్కులను పరిరక్షించటానికి చొరవ తీసుకోమని కోరాడు.

ఇంకో రూటులో ఇజవ నాయకుడు టి.కె. మాధవన్ కూడా అప్పటికే గాంధీ దగ్గరికి చేరాడు. అప్పట్లో అతడు తిరువాన్కూరు లెజిస్లేచరు సభ్యుడు. దళితులకు ఆల ప్రవేశాన్ని కోరుతూ అతడు తీర్మానం ప్రవేశపెడతానంటే ప్రభువులు అనుమతి ఇవ్వలేదు. దివాను రాఘవయ్యను ఇంటి దగ్గర దర్శించి, మీ నిర్ణయం దయచేసి మార్చండి అని వేడుకుంటే అతడు ససేమిరా కుదరదు పొమ్మన్నాడు. పోనీ మహారాజా వారిని కలిసి మహజరు ఇస్తాం అంటే దానికీ వీల్లేదన్నాడు. దాంతో ఒళ్లు మండి 'చట్టసభలో తీర్మానం పెట్టనివ్వరు. మహారాజాను కలవనివ్వరు. మాకు న్యాయం చేయరు. ఇక మేమేం చెయ్యాలి? ఊళ్లో ఉండాలా? పోవాలా?' అని అడిగాడు. దివాను తాపీగా 'ఇష్టం లేకపోతే ఊరు విడిచి వెళ్లిపోండి' అని బదులిచ్చాడు.

ఇక ఊరుకుంటే లాభం లేదు. పెద్ద పట్టే పట్టాలి అని నిశ్చయించి, ఏమి చేస్తే బాగుంటుందని సర్దార్ కె.ఎం.పణిక్కర్‌ని మాధవన్ సలహా అడిగాడు. మీకూ, నారాయణ గురుస్వామికీ దళితుల మీద ఎంత పట్టు ఉన్నా, మీకు మాత్రమే పరిమితమైతే అది అది స్థానిక ఆందోళనగానే మిగిలిపోతుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అందరి దృష్టినీ ఆకర్షించాలంటో కాంగ్రెసు లాంటి జాతీయ సంస్థ ప్రమేయం ఉండి తీరాలి. అలాగే కేవలం రోడ్ల మీద నడిచే హక్కు కోసమే ఆందోళన చేయకుండా కులం పేరిట జరుగుతున్న అన్యాయాలూ, ఘాతుకాల మీదా ఉద్యమం నడిపితే ప్రపంచం మొత్తం మీ వైపు చూస్తుంది. కాబట్టి గాంధీజీని కలిసి, విషయం వివరించి, కాంగ్రెసు సంస్థనూ కలుపుకొని వెళ్లండి - అని పణిక్కర్ సలహా ఇచ్చాడు.

ఆ ప్రకారమే తరునల్వేలి వచ్చినప్పుడు మహాత్ముడిని మాధవన్ వెళ్లి కలిశాడు. హరిజనుల ఆలయ ప్రవేశానకి సమయం

శేషము 17వ పేజిలో

# మన వేదశాస్త్రాల పరిచయం

డా|| కోదూరి సుబ్బారావు

మనమంతా భారతీయులం. భారతదేశ వాసులం. మతపరంగా మనం హిందువుల మని లోకంలో వ్యవహరింప బడుతున్నాం. కాని, మనం హిందువులం కాదు. ఎందుకనగా మతటే 'అభిప్రాయం' మని అర్థం. క్రైస్తవమతం అంటే ఏసుక్రీస్త యొక్క అభిప్రాయాలను, ఉపదేశాలను అనుసరించే ఒక సాంప్రదాయం. అట్టివారిని క్రైస్తవులంటారు. అట్లే మహ్మద్‌ప్రవక్త యొక్క అభిప్రాయాలను, ఉపదేశాలను అనుసరించేవారిని మహ్మదీయులనీ, మహాత్మా బుద్ధుని అభిప్రాయాల ననుసరించేవారిని బౌద్ధులనీ, జినముని అభిప్రాయాల ననుసరించేవారిని జైనులని అంటారు. వీరంతా ప్రవక్తలు. వారి వారి కాలాలలో మానవసమాజంలో ఏర్పడిన కురీతులను పోగొట్టడానికి వారికి తోచిన మార్గాన్ని వారు అనుసరించి ప్రబోధించారు. ఆనాడు వాటిని అనుసరించిన మానవులకు కొంత ఉపశమనం కలగింది. దానితో వారు ఆ ప్రవక్తల కనుయాయులై ఆ యా మతస్థులుగా లోకంలో వ్యహరింప బడుతున్నారు. వాస్తవిక స్థితి యిట్లుండగా - 'హిందువు' అనే వ్యక్తి లేకుండా హిందూమతం ఎలా ప్రారంభమౌతుంది? కనుక ఈ మాట మనకు వర్తించదు. మనమంతా పరమేశ్వరీయ జ్ఞానమైన వేదాలలోని ఉపదేశాల ననుసరించే వేదమతానికి చెందినవారం. వైదికులం. ఇక్కడ 'వైదికు'లంటే బ్రాహ్మణులలోని ఒక వర్గమని భావించరాదు. వేదానుయాయులని గ్రహించాలి.

మధ్యకాలంలో మహ్మదీయులు మనదేశాన్ని పాలించినపుడు వారి అల్లాదేవుని మనం అంగీకరించకపోవటంచే మనను హిందువులన్నారు. అట్టి హిందువు లనుసరించే మతాన్ని హిందూమత మన్నారు. అట్టివారు నివసించే దేశం కనుక హిందూదేశ మన్నారు. అరబ్బీ భాషలో 'హిందువు' అంటే 'కాఫిర్' అని అర్థం. కాఫిర్ అంటే ఇస్లాంమతంపై నమ్మకంలేని నాస్తికుడని వారి అభిప్రాయం. ఇంతేగాక 'హిందూ' పదమునకు అరబ్బీ నిఘంటువులో - గులామ్, కాలా అద్మీ, బద్మాష్ మొదలైన నీచమైన అర్థాలుకూడా వ్రాసిఉన్నాయి. కనుక మనం హిందూ పదమును వదిలిపెట్టడమే మంచిది.

సింధునదిని బట్టి ఈ దేశానికి పూర్వం సింధుదేశమనే పేరుండేదనీ, అది నరిగా ఉచ్చరింపబడక హిందూదేశంగా పిలవటం మొదలైయ్యిందని కొందరంటారు. ఈ అభిప్రాయం కూడా సరియైనది కాదు. సింధునదిని యిప్పుడు కూడా సింధునది యనియే అంటున్నాముకదా ! హిందునది యని అనటం లేదు కదా ! మరి సింధుదేశాన్ని హిందూదేశం అనటం ఎందుకు? ఈ విధంగా ఎన్నో ప్రశ్నలు వస్తాయి. కనుక ఈ చర్చ నింతటితో ఆపి మన వేదమతాన్ని గూర్చిన కొన్ని ముఖ్యవిషయాలు తెలుసుకుందాము.

వేదం ముందుగా ఆస్తిక్యాన్ని ప్రబోధిస్తుంది. యోజనాబద్ధంగా నిర్మింపబడిన ఈ సృష్టికి కర్త ఒక ప్రయోజనకరమైన పదార్థంగా ఏర్పడలేవని చెబుతుంది. ఇప్పుడుకూడా మనకీ విషయం స్పష్టంగా కనబడుతుంది - ఇటుకలు వాటంతట అవిగా కలిసి ఒక గోడగా ఏర్పడటం లేదు. తాపీమేస్త్రి దానిని నిర్మిస్తున్నాడు. కలప తనంత తానుగా తలుపులు, కిటికీలుగా తయారుకావటం లేదు. వడ్రంగి వాటిని ఆవిధంగా నిర్మిస్తున్నాడు. బంగారం స్వర్ణకారుడు లేకుండా నగలుగా తయారుకావటంలేదు. అందుచే ఎక్కడ నిర్మాణం కనబడుతుందో అక్కడ ప్రత్యక్షంగానో లేక పరోక్షంగానో కర్త ఉంటాడు. ఈ తార్కిక దృష్టితో చూస్తే యోజనాబద్ధంగా నిర్మింపబడిన ఈ సృష్టికి కర్త తప్పక ఒకడున్నాడు. అతనినే మన వేదం 'దేవుడు' అంటుంది.

వేదం వివరించే దేవుడు సర్వవ్యాపకుడు. అందుచేతనే విశ్వంలో అంతటా సృష్టి స్థితి లయ కార్యాలు జరుగుతున్నాయి. దేవుడు ఎక్కడో ఒక చోటనే ఉంరీ ఈ క్రియలు జరుగవు. కర్త ఒకచోట క్రియ మరొక చోట జరగటం అసంభవం. నాలుగవ ఆకాశంలోనే, ఏడవ ఆకాశంలోనో వైకుంఠంలోనో, కైలాసంలోనే మాత్రమే దేవుడుంటే ఈ విశా విశ్వంలో ప్రతి అణువులో జరిగే క్రియలు జరుగవు. నేటి వైజ్ఞానికులు సృష్టిలోని ప్రతి అణువులోను ప్రోటాన్, న్యూట్రాన్ల చుట్టూ ఎలక్ట్రాన్‌లు నియంత్రిత గతితో పరిభ్రమిస్తున్నా యంటున్నారు. అందువల్లనే ఆయా మూలకాలు (ఎలిమెంట్స్) స్థిరంగా ఉండగలుగుతున్నా యంటున్నారు. ఇదే విషయం సృష్ట్యాదిలో ఆవిర్భవింపబడిన వేదం - **"ఈశావాస్య మిదం సర్వం యత్కించ జగత్యాం జగత్"** (యజుర్వేదం 40-1) - గతిశీలమైన ఈ జగత్‌లో అణువు మొదలు బ్రహ్మాండం వరకు ఈశునిచే - నియామకునిచే వ్యాపించబడి ఉందని చెబుతుంది. ఇట్టి భావంగల మంత్రాలు వేదాలలో కోకొల్లలుగా ఉన్నాయి. ఆ పరమేశ్వరుడు ఒకే ఒక్కడని కూడా పెక్కుచోట్ల చెప్పబడింది.

**'భూతస్య జాతః పతిరేక ఆసీత్'** (యజు. 13-4)

భూమి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము అనే పంచ భూతాలను, సమస్త ప్రాణిజాతులను సృజించి పాలించే పతి-దదేవుడు ఒక్కడే ఉన్నాడు.

**న ద్వితీయో న తృతీయశ్చతుర్థో నాప్యుచ్యతే।**
**న పంచమో న షష్ఠః సప్తమో నాప్యుచ్యతే।**
**నాష్టమో న నవమో దశమో నాప్యుచ్యతే।**
**య ఏతం దేవమేకవృతం వేద ॥**

(అథర్వ. 13-4-16, 17, 18)

సృష్టికర్త ఒకే ఒక్కడు. ఇద్దరుగాని ముగ్గురు గాని ....... పదిమంది గాని లేనేలేరు. అతడు ఒకే ఒక్కడు. అట్టి ఏకేశ్వరుడైన పరమేశ్వరుని స్వరూపాన్ని, గుణ కర్మ స్వభావాలనుకూడా వేదం అతి స్పష్టంగా తెలుపుతుంది.

**న పర్యగా చ్ఛుక్ర మకాయ మవ్రణ మస్నావిరగ్ం**
**శుద్ధ మపాప విద్ధమ్, కవిర్ మనీషీ పరిభూః**
**స్వయంభూర్ యాథా తథ్యతోర్థాన్**
**వ్యదధా చ్ఛాశ్వతీభ్యః సమాభ్యః ॥** (యజు. 40-8)

ఆ పరమేశ్వరుడు (పరి అగాత్) అంతటా వ్యాపించి యున్నాడు. (శుక్రమ్) సర్వశక్తిమంతుడు - ఇతరుల సహాయము లేకుండానే సృష్టి స్థితి ప్రళయాలు చేయగల శక్తిమంతుడు. (అకాయం) స్థూల సూక్ష్మ కారణ శరీరరహితుడు. (అవ్రణం) ఛిద్రరహితుడు. (అస్నావిరం) స్నాయు బంధనములు లేనివాడు. (శుద్ధం) పవిత్రుడు. (అపాపవిద్ధం)

జీవులవలె పాపములు చేసి వాటిచే కట్టబడనివాడు. (కవిః) వేదకవి - సర్వజ్ఞుడు. (మనీషీ) జీవుల మనోవృత్తుల నెరుగువాడు. (పరిభూః) దుష్టులను పరిభవించువాడు. లోకలోకాంతరా లనన్నిటిని అతిక్రమించి యుండువాడు. (స్వయంభూః) స్వయం స్థా గలవాడు. తన ఉనికికి మరొక కారణం లేనివాడు. (యాథాథ్యతోర్థాన్ వ్యదధాత్) ఈ సృష్టిలో ఏ పదార్థము నెట్లు సృజింపవలెనో అట్లు సృజించుచున్న సృష్టికర్త. ఈ సృష్టి ఎవరికొరకనగా-(శాశ్వతీభ్యఋసమాభ్యః) శాశ్వతులై జీవుల కొరకు.

జీవుడుకూడా పరమేశ్వరునివలె ఉత్పత్తి వినాశములులేని శాశ్వత తత్త్వమే. అయితే, జీవుడు అల్పజ్ఞుడు, అల్పశక్తిమంతుడు, అల్ప పరిమాణం కలవాడు. అవిద్యతోకూడి ఉండటంవల్ల దేహాత్మభ్రాంతికి గురియై కర్మలు చేస్తూ ఉంటాడు. ఆ కర్మఫలాల ననుభవించటానికి వివిధ జన్మలను (శరీరాలను) పొందుతూ ఉంటాడు. ఈ విషయం ముందు ప్రకరణాలలో వివరంగా తెలిసికొందాము.

సర్వవ్యాపకుడు, సర్వశక్తిమంతుడు, ఏకేశ్వరుడు, సృష్టికర్తయునైన పరమేశ్వరుడు ఈ సృష్టిని ఏ విధంగా నిర్మించాడో వేదం విశదంగా వివరిస్తుంది.

ఈ సృష్టికి పూర్వం ఏమీ తెలియరాని ప్రళయ స్థితి-గాఢాంధకారం ఉండేదని నాసదీయ సూక్తం (ఋగ్వేదంలోని- 10-129-3) చెబుతుంది. అప్పుడు సృష్టికి ఉపాదాన కారణమైన సత్వరజస్తమస్సులను పరమాణువులన్నీ విడివిడిగా సామ్యావస్థలో ఉంటాయి. ఆ ప్రళయ స్థితిలో జీవులయిన మనమంతా మూర్ఛితావస్థలో (ఏమీ తెలియని స్థితిలో) ఉంటాము. అట్టి మనపై కరుణించి పరమేశ్వరుడు ఈ సృష్టిని చేయ సంకల్పిస్తాడీ. ఈ సంకల్పాన్నే 'ఈక్షణ' మని మన శాస్త్రాలు వర్ణిస్తాయి. ఈ యాక్షణను వేదం 'కామః' అంటుంది. ఆ కామనతో మూల ప్రకృతిలో క్షోభ కలుగుతుంది. పరమాణువులు వివిధ నిష్పత్తులలో కలిసి మూలకాలుగా (ఎలిమెంట్స్‌గా) ఏర్పడతాయి. ఆ మూలకాలతోనే ఈ సృష్టి నిర్మింప బడింది.

పరమేశ్వరుడు సర్వవ్యాపకుడు, సర్వజ్ఞుడు, సర్వశక్తిమంతుడు కనుక తన అనంత జ్ఞాన బల క్రియలతో తానొక్కడే (మరెవ్వరి సహాయ సహకారాలు లేకుండా) ఈ విశ్వంలోని జడచేతన జగత్తునంతటిని నిర్మించి పాలిస్తున్నాడు.

అది ప్రాణిసృష్టి అమైథునంగానే జరిగింది. ప్రారంభంలో భూమి అనేక రసాయనిక మార్పులకు గురియై పొరలు పొరలుగా ఏర్పడుతుంది. బరువైన ఇనుము, నికిల్ మొదలైన లోహాలు కేంద్రం దగ్గరకు చేరుకొని కోర్‌గా ఏర్పడతాయి. తేలిక లోహాలు ఆపైన చేరతాయి. చివరగా భూమిపైన ప్రాణిజాతులు నివసించటానికి అనువైన ఒక పొర (క్రస్ట్) ఏర్పడుతుంది. అనేక సంవత్సరాలు వర్షాలు కురిసి సముద్రాలు ఏర్పడతాయి. భూమి చల్లబడుతుంది ముందుగా జలచరాలు, అంతకన్న ముందుగా అవి తిని బ్రతకడానికి అనువైన నాచువంటి వృక్షజాతులు సృజింపబడతాయి. అనంతరం భూచర ఖేచరాలు సృజింపబడతాయి. చివరి ప్రాణిజాతిగా మానవులు సృజింపబడతారు.

ఆది మానవసృష్టి త్రివిష్టప పీఠభూమిపై (నేటి టిబెట్ ప్రాంతంలో) జరిగిందని మన శాస్త్రాలు చెబుతున్నాయి. అది మానవులు భూగర్భంలోనే అండములలో యువావస్థవరకు ఎదిగి బయటకు వచ్చారు. ఒకే ఒక జంటగా కాక అనేక మంది స్త్రీలు, పురుషులు ఒకేసారి ఉద్భవించటం జరిగింది. ఆ ఆదిమానవులు 3 రకాలుగా ఉంటారని వేదం చెబుతుంది.

**'తేన దేవా అయజన్త సాధ్యా ఋషయ శ్చ యే'** (యజు. 31-9)

వారెవరనగా - దేవతలు, సాధ్యులు, ఋషులు. దేవతలంటే విద్యావినయ సంపన్నులు, పరోపకార పరాయణులు. సాధ్యులంటే సృష్టికార్యానికి సాధకులుగా ఉండే సామాన్య మానవులు. వీరు దేవత్వాన్ని, ఋషిత్వాన్ని పొందడానికి సాధన చేస్తూ ఉంటారు. ఋషులంటే - విద్యలోను యోగసాధనలోను అత్యున్నత స్థితిని పొందినవారు. ఇట్టి పవిత్ర హృదయులైన ఋషుల హృదయాలందే పరమేశ్వరుడు వేదజ్ఞానాన్ని ప్రకాశపరుస్తాడు.

**అగ్నేర్ ఋగ్వేదో వాయోర్యజుర్వేదః సూర్యాత్సామవేదః**
**అథర్వాంగిరసో ముఖమ్** ॥ (శతపథ బ్రాహ్మణం) 11-5-2-3

అగ్ని అను పేరుగల ఋషికి ఋగ్వేదాన్ని, వాయు ఋషికి యజుర్వేదాన్ని, సూర్యఋషికి సామవేదాన్ని, అంగిరస ఋషికి అథర్వవేదాన్ని పరమేశ్వరుడుపదేశించినట్లు శతపథబ్రాహ్మణం చెబుతుంది. అగ్ని వాయు సూర్య అంగిరసులు నలుగురు వ్యక్తులేకాని భౌతిక పదార్థాలు కావు.

"వేదాలు పరమేశ్వర రచనలు కావు. కాలాంతరంలో ఋషులు తమ అనువాలను గ్రంథస్థం చేసా"రని పాశ్చాత్య చరిత్రకారులు వ్రాసారు. ఈ అభిప్రాయం సరియైనది కాదు. స్వయంగా వేదమే యివి ఈశ్వరరచన లంటుంది.

**తస్మాత్ యజ్ఞాత్ సర్వహుత ఋచః సామాని జజ్ఞిరే ।**
**ఛందాంసి జజ్ఞిరే తస్మాద్యజుస్తస్మాదజాయత** ॥ (యజు. 31-7)

ఆ సృష్టిరూప యజ్ఞాన్ని నిర్వహించు పరమేశ్వరుని నుండే ఋగ్వేద సామవేదములు, ఛందస్సులుగా చెప్పబడే అథర్వవేదము మరియు యజుర్వేదము ఉత్పన్నమయ్యాయి.

కనుక, వేదాలు ఈశ్వరీయ జ్ఞానమే అనుటలో ఏమీ సందేహం లేదు. ఇంతేగాక, మానవులకు కలిగే జ్ఞానం నైమిత్తికం. ప్రారంభిక జ్ఞానం యితరుల వల్లనే కలుగుతుంది.

**మాతృమాన్ పితృమాన్ ఆచార్యవాన్ పురుషో వేద**

శైశవావస్థలో మాతాపితరుల వల్ల, అనంతరం ఆచార్యులవల్ల - ఉపాధ్యాయుల వల్ల మానవులకు జ్ఞానం కలుగుతుంది.

ఆదిమానవులకు తల్లి, తండ్రి, ఆచార్యుడు ఉండరుకనుక పరమేశ్వరుని వల్లనే వారికి జ్ఞానం కలుగుతుందని అంగీకరించక తప్పదు. ఆ ఈశ్వరీయ జ్ఞానమే వేదం. ఆదిమానవులు ప్రకృతిని పరిశీలిస్తూ, జంతువుల అరుపుల ననుకరిస్తూ క్రమంగా మాటలు నేర్చారని చెప్పే వికాసవాదం సరియైనదికాదు. ఈ విషంలో చాలా పరిశోధనలు జరిగాయి. ప్రాథమిక జ్ఞాన కలగటానికి మరొకరి సాయం మానవునికి అవసరం. ఏ భాష నేర్పితే వారికి ఆ భాషనే వస్తుంది. ఏ నడవిక నేర్పితే ఆ నడవడికనే వస్తుంది.

పరమపితయైన పరమేశ్వరుడు ఉత్తమ ప్రాణిగా మానవుని జనింపజేసి 'బుద్ధి' అనే అంతరింద్రియాన్ని ప్రసాదించాడు. ఇది జ్ఞానాన్ని గ్రహించే సాధనం. కన్ను రూపాన్ని, చెవి శబ్దాన్ని గ్రహించినట్లే బుద్ధి

జ్ఞానాన్ని గ్రహించి ఆకలింపు చేసుకొంటుంది. మానవునికి గల పంచ జ్ఞానేంద్రియాలకు శ్రోత్ర త్వక చక్షు జిహ్వా ఘ్రాణేంద్రియాలకు వరుసగా శబ్ద స్పర్శ రూప రస గంధాదులైన అయిదు విషయాలను సృజించి యిచ్చినట్లే పరమేశ్వరుడు బుద్ధి అనే అంతరింద్రియానికి వియంగా వేదాన్ని ప్రసాదించాడు. ఇందులో మానవులకు కావలసిన సమస్త విద్యా విజ్ఞానాలు బీజరూపంలో సంక్షిప్తంగా ఉపదేశించబడ్డాయి. ఎవరికి ఏ విషయంలో అభిరుచి ఉంటే అందుకు తగిన మంత్రాలను సేకరించి మననం చేస్తే-వాటిని గురించి లోతుగా ఆలోచిస్తే ఆ విషయం బోధపడుతుంది. మంత్రం అంటేనే మననం చేయతగినదని అర్థం. **'మననాత్ మంత్ర ఇది ఉచ్యతే'** అని నిర్వచనం. కావుననే వేదాలలో ఉండే పద్యాలను మంత్రము లంలిరు. అట్టి మన వేదాలు ఏ రకగా ఉన్నాయో, ఏమి చెబుతున్నాయో శంక్షిప్తంగా తెలిసికొందాము.

### ఋగ్వేద సంహిత

సృష్టికర్తయైన పరమేశ్వరుడు తాను సృజించిన సృష్టిలోని వివిధ పదార్థాల గుణగణాలను ఋగ్వేదం ద్వారా బోధించాడు. **'ఋచ్యతే స్తూయతే యయా సా ఋక్' "అర్చ్యతే ప్రశస్యతే అనేన దేవ విశేషః ఇతి ఋక్'** అని ఋక్ పదమునకు నిర్వచనాలు చెబుతారు. అంటే - దేనిచేత ప్రపంచ పదార్థాల గుణాలు స్తుతించబడ్డాయో, కీర్తించబడ్డాయో అది ఋగ్వేదం. వివిధ దేవతలను (దివ్యగుణాలుగల పదార్థాలను) ప్రశంసిస్తుంది కనుక దీనికి ఋగ్వేద మనే పేరు వచ్చింది. ఋగ్వేదం 10,589 మంత్రాలు గల బృహత్ గ్రంథం. నాలుగు వేదాలలోని మొత్తం మంత్రాల సంఖ్య 20,416 కాగా, సగానికి పైగా (10,580) మంత్రాలు ఈ ఋగ్వేదంలో ఉన్నాయి. ఇంతేగాక, దాదాపుగా సామవేదంలోని మంత్రాలన్నీ ఋగ్వేదంలో ఉన్నాయి. ఇంతేగాక దాదాపుగా సామవేదంలోని మంత్రాలన్నీ ఋగ్వేద మంత్రాలే. కొన్ని మంత్రాలు మాత్రమే ప్రత్యేక మంత్రాలు. అథర్వవేదంలో సుమారుగా 1200 మంత్రాలు ఋగ్వేద మంత్రాలే. యజుర్వేదంలో కూడా కొన్ని ఋక్ లున్నాయి. అందుచే నాలుగు వేదాలలో ఋగ్వేదం ప్రధానమైనది.

ఋగ్వేదంలోని మంత్రాలు ఛందోనియమం కలిగి పాదవ్యవస్థతో కూడి ఉంటాయి. దీనిలోని అధ్యాయాలకు మండలాలని పేరు. ఇవి మొత్తం 10 మండలాలు. వీటిని తిరిగి అనువాకాలుగా, సూక్తాలుగా విభజించారు. ఆ విభజన ప్రకారం ఋగ్వేదంలో 85 అనువాకాలు, 1028 సూక్తాలు ఉంటాయి. దీనిని వర్గాలుగా, అధ్యాయాలుగా విభజించి వ్యవహరించటం కూడా ఉంది.

ప్రతీ మంత్రానికి ఋషి, దేవత, ఛందస్సు, స్వరము అని నాలుగు విషయాలుంటాయి. ఋషిని గురించి రెండభిప్రాయాలున్నాయి. మంత్రార్థాన్ని తెలుసుకోగోరిన యోగి సమాధి స్థితిలోనికి వెళ్ళి పరమేశ్వరుని ప్రార్థిస్తే అట్టి యోగి అభీష్టం మేరకు పరమేశ్వరుడు ఆ మంత్రార్థాన్ని విశద పరుస్తాడు దీనిని మంత్రార్థ దర్శనం అంటారు. ఆ విధంగా మంత్రద్రష్టలైన వారినే ఋషులంటారు. అట్టి ఋషులు తమ శిష్య గణమునకు, ప్రజలకు ఆ మంత్రార్థాన్ని బోధించేవారు. ఏ ఋషి ముందుగా సమాధిస్థితిలోనికి వెళ్ళి ఆ మంత్రార్థాన్ని దర్శించి ప్రచారం చేసారో అట్టి ఋషిపేరును ఆ మంత్రానికి ఋషిగా పేర్కొంటూ వచ్చారు. వేదకాలం నుండి యిప్పటివరకు ఈ పద్ధతిని అనుసరిస్త వస్తున్నారు. ఇది మొదటి అభిప్రాయం. రెండవ అభిప్రాయం గలవారు దీనిని అంగీకరిస్తూ మంత్రాలకు చెప్పబడిన ఋషుల పేర్లు వారి అసలు పేర్లు కావు, అవి నైమిత్తిక నామములంటారు. వాటిలో యౌగికార్థం ఉంటుంది, అది మంత్రార్థాన్ని మరింత విశద పరుస్తుందంటారు.

ఉదాహరణకు - ఋగ్వేదంలోని మొదటి సూక్తానికి ఋషి మధుఛందువీ. ఆ మంత్రాల దేవత అగ్ని. అగ్ని యొక్క గుణగణాలు ఆ మంత్రాలలో చెప్పబడ్డాయి. ఆ గుణగణాలు ఎవ్వో మధుఛందుడు సమాధి స్థితిలోనికి వెళ్ళి దర్శించి ప్రచారం చేసాడు. అగ్నిలో మాధుర్యాన్ని స్యందించే గుణం కూడా ఉందని చెప్పి ఉంటాడని వారంటారు. (అగ్నిపక్వమైన ఆహారంలో మాధుర్యం రావటం మనం చూస్తున్నాము కదా!). అందుకే ఈ ఋషిని మధుఛందుడని ప్రజలు పిలిచి ఉంటారు అనేది రెండవ అభిప్రాయం.

ముందు చెప్పుకొన్నట్లుగా మంత్ర దేవత ఆ మంత్రంలో ఉపదేశింపబడిన విషయాన్ని (సబ్జెక్ట్ ఆఫ్ ది మంత్రా) చెబుతుంది. ఛందస్సు అక్షర గణను, పాదవ్యవస్థను, గురు-లఘు క్రమ విన్యాసాన్ని తెలుపుతుంది. ఋగ్వేదంలోని మంత్రాలన్నీ స్వర ప్రధానంగా ఉంటాయి. ఈ స్వరం లయాత్మకంగా గోచరిస్తుంది. షడ్జము, ఋషభము, గాంధారము, మధ్యమము, పంచమము, ధైవతము, నిషాదము - అని స్వరములు ఏడు. వీటి నుండే **స రి గ మ ప ద ని** అనే సంగీత స్వరా లుద్భవించాయి.

ఋగ్వేద ప్రథమ మండలంలోని మొదటి 10 సూక్తాలకు మధుఛందుడే ఋషి. ఇట్లే ప్రథమ మండలంలో మరొక 22 మంది ఋషులు ప్రముఖంగా కనబడతారు. రెండు నుంతీ ఏడవ మండలం వరకు వరుసగా గృత్సమద, విశ్వామిత్ర, వామదేవ, అత్రి, భరద్వాజ, వశిష్ఠ ఋషి వంశములవారి పేర్లు కనబడతాయి. ఎనిమిదవ మండలం కణ్వ - ఇంగీరస గోత్రీకులు దర్శించారు. తొమ్మిదవ మండలంలో 'పవమానః సోమః' దేవత గల చాలా సూక్తాలున్నాయి. అందుచే ఈ మండలానికి పవానసోమ మండల మనే పేరు వచ్చింది. వీటిని దర్శించిన ఋషుల పేర్లు మాత్రం వేరువేరుగా కనబడతాయి. పదవ మండలం కూడా వేరువేరు ఋషులు దర్శించినదే. విశేషంగా ఋగ్వేదంలో కొందరు ఋషికల పేర్లు (స్త్రీఋషుల పేర్లు) కనబడతాయి. అంటే వేదకాలంనాడే స్త్రీలు విద్యాభ్యాసం చేసి వేదాధ్యయనం చేసేవారన్న మాట. అందులో కొందరు విశేష ప్రజ్ఞకలిగినవారు యోగాభ్యాసం చేసి సమాధి స్థితిలోనికి వెళ్లి వేదమంత్రార్థ దర్శనంచేసి ఆ అర్థాన్ని లోకంలో ప్రచారం చేసారని గ్రహించాలి.

వేదాల యథార్థ స్వరూపం తెలియని కొందరు పాశ్చాత్య సంస్కృత విద్వాంసులు మంత్రకర్తలే ఋషు లని ప్రచారం చేసారు. ఈ అభిప్రాయం సరియైనది కాదు. 'ఋషిర్దర్శనాత్' అని చెప్పినట్లు మంత్రార్థ దర్శనం చేసినందుననే వారకి ఋషులే ఉపాధి లభించింది.

ఋగ్వేదంలో అనేక దేవీ దేవతల గుణగణాలు వర్ణింపబడ్డాయి. ఈ దేవతా పదములకు ఏకేశ్వవీడైన దేవుని పరంగాను, వివిధ ప్రాకృతిక పదార్థాల పరంగాను కూడా అర్థం చెప్పుకోవచ్చు. వీటిని అధ్యాత్మిక వ్యావహారి కార్థములంటారు. ఆధ్యాత్మికార్థం ఆత్మ పరమాత్మల జ్ఞానాన్ని బోధిస్తే, వ్యావహారికార్థం భౌతిక విజ్ఞానాన్ని బోధిస్తుంది. ఈ ప్రాకృతిక

దేవతలను మూడు వర్గాలుగా చేసి వ్యవహరిస్తారు. అవే - పృథివీ, అంతరిక్ష, ద్యుస్థానీయ దేవతలు. ఋగ్వేదాన్ననుసరించి -

**యే దేవాసో దివ్యేకాదశస్థ పృథవ్యా మధ్యకాదశస్థ ।**

**అప్సు క్షితౌ మహినైకాదశస్థ తే దేవాసో**

**యజ్ఞ మిమం జుషధ్వమ్** ।(ఋగ్వేదం. 1-139-11)

ద్యుస్థానీయ దేవతలు - 11, పృథివీ స్థానీయ దేవతలు - 11, అంతరిక్షస్థ దేవతలు - 11. మొత్తం 33గురు దేవతలు ముఖ్యులు. మరొకచోట (ఋ. 3-9-9) (10-52-6) దేవతల సంఖ్య 3339గా గణింపబడింది. (త్రీణి శతా త్రిసహస్రాణ్యగ్నిం త్రింశ్చ దేవా నవ చాసపర్యన్). దేవత లెన్ని యున్నా మూడే ప్రధాన దేవత లంటుంది నిరుక్తం :

**త్రిస్ర ఏవ దేవా ఇతి నైరుక్తాః అగ్నిః పృథివీ స్థానః**

**వాయుర్వేంద్రో వాన్తరిక్షస్థానః, సూర్యో ద్యుస్థానః ॥**

దేవతలు మూడే. అందులో అగ్ని మొదటిది. అది పృథివీ స్థానికము. రెండవది వాయువు లేక ఇంద్రుడు (మోఘములలోని మెరుపు). ఇది అంతరిక్షస్థానికము. మూడవది సూర్యుడు. ఇది ద్యుస్థానికము.

**తాసాం మహాభాగ్యా దేకైక స్యాపి బహూని నామధేయాని భవన్తి।**

(నిరుక్తం. 7-2-1, 2)

ఈ మూడును మహాభాగ్యవంతము లైనవి. అనగా ఒక్కొక్కటి అనేకానేక గొప్పగుణాలు కలిగి ఉన్నాయి. అందువల్ల ఒక్కొక్క దేవతకు అనేక నామములున్నాయి.

దేవతల విషయంలో యజ్ఞికుల కథనం మరొకరకంగా ఉంటుంది. వేదాలలో వివిధ నామాలతో పేర్కొనబడిన దేవతలన్నీ వివిధ శక్తులే కాని ఒకే దేవతకుగల వివధ నామములని వారంగీకరించరు. దానికి యాస్కమహర్షి సమాధానం చెబుతూ స్థానాన్ని బట్టి వర్గీకరిస్తే పృథివిపైన వివధ పదార్థాలన్నీ పృథివీ స్థానీయములే అవుతాయి కదా ! అని వారంటారు. కనుక ఇచట పృథివీస్థానీయ దేవతలలో (వివిధ పదార్థాలలో) అగ్ని ముఖ్య దేవత యనీ, అంతరిక్షంలో వాయువు లేక విద్యుత్ ముఖ్య దేవతయనీ, ద్యుస్థాన దేవతలలో సూర్యుడు ముఖ్య దేవతయనీ గ్రహించాలి.

వేదాలలో దేవతలను గూర్చిన స్తుతి ప్రార్థనలను పరిశీలించినపుడు దేవతలు మానవాకృతి గలవేమోనని అనిపిస్తుంది. కానీ, ఇది సత్యం కాదు. ప్రకృతిక దేవతలన్నీ జ్ఞానలోని జడపదార్థాలే. ఆ వర్ణనలన్నీ ఆలంకారికములే ఉదాహరణకు :

1. **ఋష్వాత ఇంద్ర స్థవిరస్య బాహూ'**
   (ఋ. 6-47-8)
   'ఓ ఇంద్రా ! వృద్ధుడవైన నీయొక్క శత్రునాశకబాహువుల శరణు జొచ్చుచున్నాను.'
2. **'ఆ ద్వాభ్యాం హరిర్యమింద్రయాహి'**
   (ఋ. 2-18-4)
   ఓ ఇంద్ర ! నీ రెండు గుఱ్ఱములతో రమ్ము (రెండు గుఱ్ఱమలు జోడించిన రథముతో రమ్ము).

ఇట్టివే మరెన్నో ప్రార్థనలు వివిధ దేవతల నామములతో వేదాలలో కనబడతాయి. ఆ విధంగా వర్ణింపబడినంత మాత్రాన అవి మానవాకృతి గల జ్ఞానంగల దేవతలని తలంచరాదు. ఏలయన కొన్ని రాళ్ళను, రప్పలను, నదులను, వృక్షాలను సంబోధిస్తూ ప్రార్థనలు కనబడతాయి. అప్పుడు అవి జ్ఞానంగల దేవతలని అంగీకరించగలమా?

కనుక, సారంశమేమంటే వేదాలలోని వివిధ ప్రాకృతిక దేవతలన్నీ ప్రాకృతిక పదార్థాలు మరియు దివ్య శక్తులు. వాటి గుణగణాలను ఋగ్వేదం స్తుతిస్తుంది. మనం ఆ స్తుతుల ద్వారా ఆ యా పదార్థాల గుణగణాలను తెలుసుకుంటూ, వాటిని మనన చింతనలు చేస్తూ పరిశోధనలు చేస్తే ఎన్నో విజ్ఞాన విషయాలు వెలుగులోనికి వస్తాయి. మన జీవితం సుఖమయం అవుతుంది.

ఇక యివే మంత్రాలకు అధిభౌతికంగా అర్థం చెప్పుకుంటే అట్టి గుణాలుగల రాజులకు, విద్వాంసులకు, వ్యక్తులకు అవి వర్తిస్తాయి. ప్రకరణాన్నిబట్టి యివే మంత్రాలు ఆధ్యాత్మికార్థాన్ని బోధిస్తాయి. అప్పుడు ఆ పదములతోపరమేశ్వరుడు సూచింపబడతాడు. ఈ విధంగా వేదాలు అనేకార్థ బోధకాలు. ప్రకరణానుగుణంగా (ప్రసంగాన్నిబట్టి) అర్థం చెప్పుకోవటమే ఉత్తమం.

12వ పేజి తరువాయి

ఆసన్నమైందని గాంధీగారు చెప్పారు. దాని మీద కదలమని కేరళ కాంగ్రెసు కమిటీకి తాను జాబు రాస్తానన్నాడు. పణిక్కర్‌ను వెంటబెట్టుకుని 1923 చివరిలో కాకినాడ కాంగ్రెసుకు మాధవన్ హాజరయ్యాడు. 'భారతదేశ అస్పృశ్యుల తరపున ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌కు విజ్ఞాపన' అంటూ ఒక కరపత్రాన్ని అక్కడ పంచి పెట్టాడు. మాధవన్ దౌత్యం ఫలించింది. నిర్మాణాత్మక కార్యక్రమంలో అస్పృశ్యత నిర్మూలననూ చేర్చడానికి కాంగ్రెసు నాయకులు అంగీకరించారు. వైకోం ఉద్యమానికి పూర్తి మద్దతు ప్రకటించి, అందుకు కావలసిన చర్యలు చేపట్టటానికి కేరళ పి.సి.సి.కి అధికారం ఇచ్చారు.

కాకినాడ కాంగ్రెసు తీర్మానం ప్రకారం కె.పి.సి.సి. ఎర్నాకుళంలో సమావేశమై అస్పృశ్యత నిర్మూలన కమిటీని మాధవన్ సహా నలుగురు సభ్యులతో ఏర్పరచింది. కె.పి.సి.సి. ప్రముఖులూ, అస్పృశ్యత కమిటీ సభ్యులూ కలిసి నాలుగు రోజుల తరువాత వైకోం వెళ్లారు. 1924 మార్చి 30వ తేదీన 'దళితులకు ప్రవేశం నిషేధించబడింది' అని బోర్డులు పెట్టిన రోడ్లగుండా దళితులను ఊరేగింపుగా తీసుకువెళ్లాలి కాంగ్రెస్ కమిటీ నిశ్చయించింది. కుల ఘర్షణలకు ఆస్కారం ఉందన్న కారణంతో స్థానిక మేజిస్ట్రేటు ప్రాంతంలో ఊరేగింపులను నిషేధించాడు.

దాంతో ఊరేగింపు ఆలోచన మానుకుతీ, రోజూ ముగ్గురితో సత్యాగ్రహం చేయించాలని కాంగ్రెసు వారు నిశ్చయించారు. కోవెలకు దక్షిణాన ఫర్లాంగు దూరంలో సత్యాగ్రహ ఆశ్రమం నెలకొల్పారు. కబురు తెలియగానే దేశమంతటి నుంచి వ్చిన వందలాది వలంటీర్లతో ఆశ్రమం కిక్కిరిసిపోయింది. సత్యాగ్రహానికి ఎంచుకున్న రోడుడ పొడవునా వందల సంఖ్యలో పోలీసులు తుపాకులతో మొహరించి రేయింబవళ్లు కాపలావున్నారు. రహదారిని వాడుకునే పౌరహక్కు కోసం వైకోం దళితులు సాగించనున్న ఆందోళన మీద యావద్భారతం దృష్టి నిలిపింది.

దళిత మహోద్యమానికి తెర లేచింది.
అప్పుడు కదిలాడు మహాత్ముడు.
తనదైన శైలిలో.

दीपावली व स्वामी दयानन्द सरस्वती निर्वाण दिवस के संदर्भ में सभा में यज्ञ का आयोजन किया गया । चित्र में सभा प्रधान व मंत्रीजी के साथ अन्य अधिकारीगण एवं प्रमुख कार्यकर्ता महानुभाव देखें जा सकते हैं

कवाड़ीगुड़ा आर्य समाज द्वारा संचालित पाठशाला में आयोजित विज्ञान शिविर का उद्घाटन करते हुए सभाप्रधान श्री विट्ठलराव आर्य







**महाराणा प्रताप की धरती चित्तोड़गढ़ में महाराणा कुम्भा द्वारा निर्मित विजय स्थम्भ व चित्तोड़गढ़ का एक दृश्य, दृश्य में भाई पंडित कर्मवीर व रामचन्द्रजी के साथ सभा प्रधान श्री विट्ठलराव जी आर्य**







लालागुड़ा आर्य समाज द्वारा निकाले गए जुलूस के दृश्य






ఉ.సం. 404245/2015 తేది 15-11-2015

ఆర్యప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ ఆధ్వర్యంలో

# సకుటుంబ వైదిక ప్రశిక్షణ సాధనా శిబిరము

## తేది 7 జనవరి 2016 నుండి 10 జనవరి 2016 ఆదివారము వరకు

## స్థానము : పండిత్ నరేంద్ర భవనము, రాజమొహల్లా, రామ్‌కోట్, హైదరాబాదు.

ఆర్య ప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ ఆధ్వర్యములో సకుటుంబ వైదిక సాధనా ప్రశిక్షణ శిబిరము ఆచార్య సోమదెవ్ శాస్త్రి ముంబాయి గారి ఆధ్వర్యంలో నిర్వహించుటకు నిర్ణయించనైనది. ఈ శిబిరము గురువారము తేది 7వ జనవరి 2016 నుండి ఆదివారము 10వ జనవరి 2016 వరకు నిర్వహించబడును. శిబిరములో పాల్గొనువారు కుటుంబ సమేతముగా బుధవారము 6వ జనవరి 2016 సాయంత్రం వరకు పండిత్ నరేంద్ర భవనమునకు చేరుకోవలెను. జనవరి మాసంలో చలి వుంటుంది కనుక అవసరమైన దుస్తులు తీసుకొని రావలెను. మిగత ఏర్పాట్లన్నియు ఆర్యప్రతినిధి సభ వైపు నుండి చేయబడును. శిబిరములో పాలొను వారు ప్రతి వ్యక్తి రూ॥ 100/- సభ కార్యాలయంలో జమ చేయించి తమ తమ పేర్లను కుటుంబ సమేతంగా నమోదు చేసుకోవలెను.

ఈ శిబిరము, భారతదేశ గొప్ప విద్వాంసులైన ఆచార్య సోమదేవ్ శాస్త్రి గారి ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్నది. వీరి సానిధ్యంలో నిర్వహించబడు ఈ శిబిరములో రావూర్‌కేల ఒడిస్సా నుండి స్వామి సుధానంద్ సరస్వతి గారు, గురుకుల్ హాథరస్ నుండి ఆచార్యా పవిత్రా వేదాలంకార్ గారు మరియు ప్రసిద్ధ భజనోపదేశకులు మరియు ఆయుర్వేదాచార్య పండిత్ కైలాష్ ఖర్మర, కోల్‌కత్తా గారు పాల్గొనెదరు. ఉ॥ 4.00 గం॥ల నుండి ప్రారంభమయ్యే ఈ శిబిరము రాత్రి 9.30 గం॥ల వరకు జరుగును. ప్రశిక్షణతో పాటు ఈ శిబిరము యొక్క విశిష్టత ఏమనగా సాయంకాలం ప్రశ్నోత్తరాలు, సందేహ నివారణాలుతో పాటు ఆరోగ్య సంబంధమైన చర్చ, పరామర్శ మరియు ఉపచారము ఆచార్య కర్మర్ గారితో చేయబడును కావున తమరు తమరి పరిచితులు మరియు మిత్రుల కుటుంబాల నుండి కుటుంబ సమేతముగా శిబిరములో పాల్గొనవలెనని కోరుచున్నాము. మీ-మీ కుటుంబాలలోని నేటి కొత్త వంశజలను (న్యూ జనరేషన్‌ను) వైదిక ప్రశిక్షణ శిబిరములో పాల్గొనుటకు ప్రోత్సహించి వచ్చేటట్లు ప్రయత్నం చేయవలెను. కుటుంబాల సంఖ్యను మరిమితంగా ఉంచుటకు నిర్ణయించనైనది కావున వెంటనే కుటుంబ సమేతంగా తమ పేర్లను సభ కార్యాలయంలో నమోదు చేసుకోగలరని కోరుచున్నాము.

### సంపర్కము :

1) సభ కార్యాలయము - పండిత్ శ్రీ ప్రియదత్త శాస్త్రి గారు, **040-24756983, 24753827**

2) పండిత్ నరేంద్ర భవనము - శ్రీ శ్రీనివాస్ గారు, **040-66758707**

భవదీయ

హరికిషన్ వేదాలంకార్
సభ మంత్రి
సెల్ - **9703066001**

విఠల్‌రావు ఆర్య
ప్రధాన్ సభ
సెల్ - **9849560691**

Date of Publication 2nd & 17th of every Month, Date of posting 3rd and 18th of every month
आर्यजीवन 18-11-2015 Registered-Reg. No. HD/783/2015-17 RNI.No.52990/93

ఆర్య జీవన్
హిందీ-తెలుగు ద్విభాషా పక్ష పత్రిక
ఆర్య ప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ, D.No. 4-2-15
మహర్షి దయానంద మార్గము సుల్తాన్ బజార్, హైదరాబాద్-95,
Vithal Rao Arya
Arya Pratinidhi Sabha AP-Telangana, Sultan Bazar, Hyderabad -95
Phone No. 040-24753827, 66758707, Fax: 040-24557946 Editior:
సంపాదకులు - విఠల్‌రావు ఆర్య ప్రధాన్ సభ

प.सं. 404245/2015

Date : 15-11-2015

आर्य प्रतिनिधि सभा आ.प्र.-तेलंगाना के तत्वावधान में

# सपरिवार वैदिक प्रशिक्षण शिविर

## दि. 7 जनवरी 2016 से 10 जनवरी 2016 रविवार तक

स्थान : पंडित नरेन्द्र भवन, राजमोहल्ला, रामकोट, हैदराबाद

आर्य प्रतिनिधि सभा आ.प्र.-तेलंगाना के तत्वावधान में पारिवारिक साधना प्रशिक्षण शिविर के आयोजन का निर्णय लिया गया है। यह शिविर पंडित नरेनद्र भवन में **दिनांक 7 जनवरी 2015 गुरुवार से 10 जनवरी 2016 रविवार तक** आयोजित है । प्रशिक्षण हेतु साधकों को परिवार सहित 6-1-2016 के सायंकाल तक प्रशिक्षण स्थल पंडित नरेन्द्र भवन, राजमोहल्ला हैदराबाद पहूंचना पडेगा। जनवरी ठंड का मौसम है अतः आवश्यक कपडे लेते आएं । अन्य व्यवस्था सभा की ओर से की जाएंगी । परिवारों की संख्या को सीमित रखा गया है । अतः परिवार अपना नाम सभा में प्रति व्यक्ति रु. **100/-** जमा करवाकर अंकित करवा लें।

शिविर **आचार्य सोमदेवजी शास्त्री** मुम्बई के सानिध्य में **स्वामी सुधानन्दजी राउरकेला** उड़िसा व **आचार्या पवित्रा वेदालंकारजी** गुरुकुल हाथरस तथा **पंडित कैलाशजी कर्मठ आयुर्वेदाचार्य** की देखरेख में सम्पन्न होगा । प्रातः **4.00** बजे से दिनचर्या प्रारम्भ होकर रात्री **9.30** तक चलेगी । इस शिविर की विशेषता यह रहेगी कि सायंकाल के समय शंका समाधान के साथ, विभिन्न प्रकार की बीमारियों के लिए आयुर्वेदिक उपचार हेतु परामर्श भी किया जा सकता है । आर्य समाजी कार्यकर्ता व अधिकारी अपने साथ अपने परिवार के नई पीढ़ी के सदस्यों को और अपने मित्र व अन्य परिचित साथियों के परिवारों से भी व्यक्तियों को परिवार सहित इस शिविर में शामिल करने का भरसक प्रयत्न करें ता कि आज की पीढ़ी के परिवारों को वैदिक मान्यताओं और परम्पराओं में प्रशिक्षण दिया जा सके । परिवारों की संख्या सीमित रखी जा रही है अतः कार्यालय से संपर्क कर **अभी से अपने नाग परिवार सहित तुरंत सभा कार्यालय में अंकित करवा लें ।**

## सम्पर्क :

१) सभा कर्यालय
**श्री पं. प्रियदत्तजी शास्त्री**
**040-24756983, 040-24753827**

२) पंडित नरेन्द्र भवन
श्री श्रीनिवास जी
**040-66758707**

*भवदीय*

**हरिकिशन वेदालंकार**
मंत्री सभा
मोबाईल : **9703066001**

**विट्ठलराव आर्य**
प्रधान सभा
मोबाईल : **9849560691**

THE VIEWS & THE NEWS PUBLISHED IN THIS ISSUE MAY NOT NECESSARILY BE AGREEABLE TO THE EDITOR
*Editor*: VithalRao Arya • acharyavithal@gmail.com

సంపాదకులు : విఠల్‌రావు ఆర్య, ప్రధాన్, ఆర్యప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ, సుల్తాన్‌బజార్, హైదరాబాదు-95. Ph: 24753827, Email : acharyavithal@gmail.com
संपादकः श्री विट्ठल राव आर्य प्रधान सभा ने सभा की ओर से आकृति प्रेस चिक्कडपल्ली में मुद्रित करवा कर प्रकाशित किया ।
प्रकाशकः आर्य प्रतिनिधि सभा आं.प्र.-तेलंगाना, सुल्तान बाज़ार, हैदराबाद तेलंगाना-९५.